జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 17-7-2025 పేజీలు : 10

## ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు
# వేగవంతం చేయాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి
- అన్ని మందులు అందుబాటులో ఉంచాలి
- జమ్మికుంట సామాజిక ఆసుపత్రి సందర్శన
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



8 లో..



# కల్తీ..కిక్కు

కరీంనగర్, జులై 16: ఈత, తాటి చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన కల్లుకు బదులుగా కల్తీ కల్లును సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. జిల్లా కేంద్రంలో చెట్లు తక్కువగా ఉన్నా కల్లు ఎక్కువగా సరఫరా అవుతోంది. చెట్ల నుంచి వచ్చే కల్లు తక్కువగా ఉంటే ఆ కల్లును పదిం తలు చేసి సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. కిక్ ఎక్కించే మత్తుపదార్థాలు కలిపి ప్రజల ఆరోగ్యం తో చెలగాటుమాడుతున్నారు. కల్తీబారిన పడి అనేక కుటుంబాలు చితికి పోతున్నాయి. లేని రోగాలను కొని తెచ్చుకొని ఆర్థికంగా దెబ్బతింటున్నారు.

మిగతా 3లో...

## బీజేపీలో భగ్గుమంటున్న
# విభేదాలు

- పొమ్మనలేక పొగ పెడుతున్న పాత క్యాడర్ - అయోమయంలో కొత్త క్యాడర్
- పార్టీ అధికారిక కార్యకలాపాల సమాచారం లేదు - స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పరిస్థితి ఏంటి..?
- జమ్మికుంట, ఇల్లందకుంట లో రహస్య భేటి - ఈటలను, బండి ని కలిచే యోచనలో కొత్త క్యాడర్

6



జమ్మికుంట, జూలై 17 (ప్రజాజ్యోతి) : హుజురాబాద్ నియోజకవర్గం లో బీజేపీ కార్యకర్తలుఅసంతృప్తి తో ఉన్నారు. నాలు గు సంవత్సరాలు గడుస్తున్న కొత్త పాత తేడాతో కార్యకర్తల్లో రోజు రోజుకు పెరుగుతున్న అసంతృప్తి.. అధికారిక బీజేపీ కార్యకలాపాలకు సంబంధించిన సమా చారం తమకు అందించడం లేదని ఒకరికొ కరు చెప్పుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగి
# ఆత్మగౌరవంతో జీవించాలి

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి
- మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ
- లాభసాటి పామాయిల్ పంట సాగు దిశగా రైతుల దృష్టి సారించాలి
- పెద్దపల్లి పట్టణంలో పర్యటించి పెద్దపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

8



# నూతన ఎస్ఐ చిరంజీవి కి సన్మానం

**- మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**





**కోరుట్ల జులై 16 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చిరంజీవి ని బుధవారం రోజున కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి ఎస్సై చిరంజీవిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు పట్టణ, మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్దిఖీ, సెక్రటరీ మిర్జా ముక్రం బేగ్, ఖలీల్,యం.ఏ. జమీల్, సుజాయిత్ అలీ, రఫీ, ఇలియాస్, అజర్, రఫీ, బషీర్, అద్నాన్, వాజీద్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడిపి మరణానికి కారణం అయిన వ్యక్తికి శిక్ష

**- మద్యం సేవించి వాహనాన్ని నడపాడాన్ని తీవ్రమగా పరిగణిస్తాం - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల, జులై16,(ప్రజాజ్యోతి:**

మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడిపి ఒకరి మరణానికి కారణం అయిన నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 11,000/- రూపాయల జరిమానా కీలక తీర్పును వెలువరించిన 1స్ట్ క్లాస్ అడిషినల్ జిల్లా, సెషన్ జడ్జి నారాయణ వివరాలోనికి వెళ్తే... నిర్మల్ జిల్లా రాంపూర్ గ్రామానికి చెందిన కూనారంసునీల్ 2022 జూన్ 13 రోజున సాయంత్రం అతని స్నేహితులైన పల్లికొండ రోహిత్, ప్రవీణ్ తో కలిసి పని నిమిత్తం ధర్మపురి మండలం దోనూరు గ్రామానికి ఏ పి 01ఏ ఫ్ 4346 అనే బైక్ పై వచ్చి పని ముగించుకుని వెళ్లే క్రమంలో పల్లికొండ రోహిత్ అతిగా మద్యం సేవించి తన స్నేహితులు వద్దన్నా వినకుండా వారిని బైక్ పై ఎక్కించుకొని అ జాగ్రత్తగా బైక్ నడపడం వల్ల దోనూరు గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి కింద పడగా మధ్యలో కూర్చున్న సునీల్ అనే వ్యక్తి తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఇట్టి విషయం గురించి మృతుని యొక్క తండ్రి అయిన పోచన్న ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ కిరణ్ కుమార్ నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి ఎస్ నారాయణ 1స్ట్ అడిషినల్.జిల్లా%ఽ%సెషన్ జడ్జి నిందితుడికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, మరియు 11000/- వేల రూపాయల జరిమాన,ఈ యొక్క సంఘటన జరిగినప్పుడు నిందితుడు రోహిత్ కి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవటం తో లైసెన్స్ లేని వ్యక్తికి బైక్ ఇచ్చినందుకు వాహన యజమాని అయిన పల్లికొండ మల్లేశం కు 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

మద్యం సేవించి వాహనం నడపడాని తీవ్రంగా పరిగణిస్తా అని ఎస్పి అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాధ్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ఇట్టి కేసును పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ,ఇట్టి శిక్ష పడటానికి కృషిచేసిన అధికారులను %ఽ% సిబ్బందిని జిల్లా ఎస్పీఅశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు

## నమస్తే డే కార్యక్రమాన్ని నిర్వహించిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్




**కోరుట్ల జులై 16 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే డే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రవీందర్ బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు, వేస్ట్ పికర్స్ కు ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం ఈ కేవైసీ చేయించారు. పారిశుద్ధ కార్మికులకు పి.పి.ఈ వ్యక్తిగత రక్షణ పరికరాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కల్పించి వారికి వ్యక్తిగత రక్షణ కిట్స్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వారి విధులు నిర్వహిస్తున్న పుడు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కిట్స్ ధరించాలని తెలిపారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, వేస్ట్ పిక్కర్ ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని దానివల్ల లైఫ్ ఇన్సూరెన్స్ లాంటివి లాభాలు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, సానిటరీ జవాన్లు, పారిశుద్ధ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా

**కోరుట్ల జులై 16 ప్రజాజ్యోతి ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైజింగ్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం కోరుట్ల మున్సిపల్ స్వశక్తి మహిళా భవన్ లో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళా నిర్వహించారు. ఉత్పత్తుల మేళాలో మెప్మా ఆర్పీలు, మహిళా సంఘుల సభ్యులు తయారు చేసిన తినుబండారాలు, ఇతర పదార్థాలను స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పలు వార్డులలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త, ప్లాస్టిక్ నిషేధం గురించి మహిళా సంఘాల సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్, సి.ఓ.లు సంధ్య, గంగరాణి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

**కోరుట్ల జులై 16 ప్రజాజ్యోతి ప్రతినిధి**



మున్సిపాలిటీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ జి.రవీందర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు జి.తిరుపతి నాయక్ (సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు), సిఐటీయూ జిల్లా కో కన్వీనర్ ఎంఏ చౌదరి మాట్లాడుతూ మున్సిపల్ లో పనిచేస్తున్న డ్రైవర్ల పై అధికార వేదింపులు ఆపాలని కోరారు. జీవో నెంబర్ 60, 63, 2021 ప్రకారము డ్రైవర్లకు జీతం 19,500/ రూపాయలు ఇవ్వాలని, కోరుట్ల మున్సిపాలిటీలో డ్రైవర్లకు కనీసం వేతనము 15,600 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్లకు జీవో ప్రకారం ఇస్తున్నారని తెలిపారు. కోరుట్లలో 55 మంది మున్సిపల్ డ్రైవర్ల పని చేస్తున్నారని, పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చే జీతం డ్రైవర్లకు ఇస్తున్నారని అన్నారు. కేటగిరి ప్రకారమే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, కొత్త కమిషనర్ వచ్చినప్పుడు, వార్డులలో డ్రైవర్లను, పారిశుద్ధ్య కార్మికులను మార్పు చేర్పులు చేయడం వలన సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలో లేని పని కోరుట్ల మున్సిపాలిటీలోని డ్రైవర్లతో పారిశుద్ధ్య పని చేపిస్తున్నారని అన్నారు. డ్రైవర్లు అధికారుల దృష్టికి తీసుకుపోతే చేస్తే చేయండి లేకపోతే ఇంటికి వెళ్లిపోండి బెదిరిస్తున్నారని అన్నారు. కార్మిక సమస్యల పరిష్కరించకుంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు కుంచం శంకర్, సిపిఎం కోట్ల కన్వీనర్ యెల్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన చిరకాల స్వప్నం..

**హై లెవెల్ వంతెన ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కృతజ్ఞతలు తెలిపిన ఆ ప్రాంత ప్రజలు,ప్రయాణికులు**



**కొడిమ్యాల,జూలై 16,(ప్రజాజ్యోతి):** నాచుపల్లి–కొడిమ్యాల మధ్యలో హై లెవెల్ వంతెన ప్రారంభంతో ఆ ప్రాంత ప్రజలు,ప్రయాణికుల చిరకాల స్వప్నం నెరవేరింది.వంతెన ప్రారంభానికి ఎట్టకేలకు మోక్షం లభించింది.మండలంలోని కొడిమ్యాల–నాచుపల్లి మధ్యలో దాదాపుగా రూ.4.30 కోట్ల వ్యయంతో నిర్మించిన హై లెవెల్ వంతెనను బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు.ఎన్నో దశాబ్దాల కల నెరవేరినందుకు గ్రామ ప్రజలు, ప్రయాణికులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, ఎంపీడీఓ స్వరూప,ఆర్ అండ్ బి అధికారులు సత్యనారాయణ, శ్రీనివాస్,శివ లహరి,చొప్పదండి ఏయంసి చైర్మన్ కొత్తూరి మహేష్, ఏయంసి డైరెక్టర్ బర్ల లింగయ్య,మాజీ ఎంపీపీ మేనేని స్వర్ణలత,మండల నాయకులు చిలివేరి నారాయణ,గాజుల అజయ్ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,అంతడుపుల జలెందర్,చిర్ర చింటు,పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**కొడిమ్యాల,జూలై 16,(ప్రజాజ్యోతి):**
ఆర్టీసీ డ్రైవర్ పై దురుసుగా ప్రవర్తించి దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కొడిమ్యాల ఎస్సై సందీప్ తెలిపారు. వేములవాడ నుండి జగిత్యాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును కొడిమ్యాల నుండి నాచుపల్లికి వెళ్లే దారిలో వంగరి రాజు దురుసుగా డ్రైవింగ్ చేయడం పట్ల ఆర్టీసీ డ్రైవర్ మొగిలి రవి అభ్యతరం వ్యక్తం చేశాడు.దీంతో రాజు బైక్ పై వచ్చి నాచుపల్లి స్టేజి వద్ద బస్సుకు అడ్డంగా నిలిపి,డ్రైవర్ పై దాడి చేయడం జరిగింది.బస్సు డ్రైవర్ రవి ఫిర్యాదు మేరకు రాజు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఎస్సి హాస్టల్ ను తిరిగి ఏర్పాటు చేయాలి



**కొడిమ్యాల,జూలై 16,(ప్రజాజ్యోతి):**
గతంలో ఉన్న ఎస్సి సంక్షేమ బాలుర హాస్టల్ ను తిరిగి ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త ఎలగుర్తి కిరణ్ కుమార్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందజేశారు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గతంలో 100సీట్లకు పరిమితమైన ఎస్సి,ఎస్టీ బాలుర సంక్షేమ వసతిగృహం ఉండేదని పక్కా భవనం లేనందున ఆ వసతి గృహాన్ని కొడిమ్యాల మండలం నుండి తీసివేసి మల్యాల ఎస్సి హాస్టల్లో కలపడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో నాయకులకు ఈ విషయం చెప్పిన వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇప్పటికైనా స్పందించి మండల కేంద్రంలో ఎస్సి సంక్షేమ హాస్టల్ ను తిరిగి ఏర్పాటు చేయాలని తెలిపారు.

# కల్తీ.. కిక్కు..

### పేదల ఆరోగ్యంతో చెలగాటం

### జిల్లాలో కల్లు వ్యాపారం తీరిది..

**కరీంనగర్ జూలై15:** ఈత, తాటి చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన కల్లుకు బదులుగా కల్తీ కల్లును సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. జిల్లా కేంద్రంలో చెట్లు తక్కు వగా ఉన్నా కల్లు ఎక్కువగా సరఫరా అవుతోంది. చెట్ల నుంచి వచ్చే కల్లు తక్కువగా ఉంటే ఆ కల్లును పదిం తలు చేసి సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. కిక్ ఎక్కించే మత్తుపదార్థాలు కలిపి ప్రజల ఆరోగ్యం తో చెలగాటుమాడు తున్నారు. కల్తీబారిన పడి అనేక కుటుంబాలు చితికి పోతున్నాయి. లేని రోగాలను కొని తెచ్చుకొని ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మంచిర్యాల మున్సిపాలిటి పరిధిలో ఒక కల్లు డిపోలో పది కౌంటర్లు ఉన్నాయి. దీనిలో టీసీఎస్ పరిధిలో కల్లు దుకాణాలు నాలుగు ఉన్నాయి. మంచి ర్యాల రంగపేట, హమాలీవాడలో ఒకటి, నస్పూర్ మండలంలో సంఘ మల్లయ్యపల్లె, శ్రీరాంపూర్ పరిధిలో పోలీసుస్టేషన్ సమీపంలో రెం డు లైసెన్స్ లేకున్నా కల్లు దుకాణాలు నడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మంచిర్యాల పట్టణం కాలేజీ రోడ్డులో కల్లు కంపౌండ్ నిర్వహిస్తున్నారు. దీనికి 30 కిలోమీటర్ల పరిధిలో ఈత, తాటి కల్లును సేకరించి ఆయా కౌం టర్లకు వాహనం ద్వారా సీసాల ద్వారా సరఫరా చేస్తుంటారు. రోజుకు సుమారు వంద పెట్టెల కల్లును విక్రయి స్తున్నారు. ఒక్క రోజు కల్లు ద్వారా 30వేల నుంచి 40వేల వరకు అమ్ముతుంటారు. చుట్టు పక్కల ప్రాంతంలో కల్లు దొరకక పోవడంతో చెట్ల నుంచి తీసు కల్లులో పెద్దమొత్తంలో నీరు, మత్తును ఇచ్చే రసాయనాలు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఈత చెట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మినహా మిగితా కల్లు విక్రయాలు జరిగే చాలా ప్రాంతాల్లో ఇదే విధంగా వ్యవహరిస్తున్నారు.

### జగిత్యాల పట్టణం మేరు సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస పోచమ్మ తల్లి

## బోనాల జాతర పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాలా జ్యోతి



**జగిత్యాల టౌన్ జులై 16 (ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణం మేరు సంఘం వారి ఆధ్వర్యంలో ఆషాడ మాస పోచమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా మహిళలతో కలిసి డప్పు చప్పుల్ల మధ్యలో తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. సరైన సమయంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని రైతులు సుఖసంతోషాలతో వర్థిల్లాలని పోచమ్మ తల్లి కృప కటాక్షము అందరి పై ఎల్లపుడు ఉండాలని జగిత్యాల జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాడిశెట్టి మల్లేశం, జిల్లా అధ్యక్షులు గట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి రాపర్తి గణేష్, ఉత్సవ కమిటీ రాగిళ్ల నారాయణ, గట్ల ప్రతాప్ కొక్కు శ్రీనివాస్,వెన్న మహేష్ మాడిశెట్టి రమేష్ ,కోశాధికారి మ్యాతరి మహేష్ ,రాపర్తి నగేష్,మాజీ కౌన్సిలర్స్ దాసరి లావణ్య ప్రవీణ్, చుక్క నవీన్,మేరు సంఘం కార్యవర్గ సభ్యులు,మహిళలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# బూటకపు ప్రచారాలతో ప్రజలను నమ్మించలేరు

### - కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**మల్యాల, జూలై 16, ప్రజాజ్యోతి:**
బూటకపు ప్రచారంతో రాష్ట్ర ప్రజలను నమ్మించలేరని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కు ఆకర్షితులైన బిజెపి పార్టీకి చెందిన నూక పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ నులుగొండ సురేష్, 30 మంది కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ బూటకపు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మల్యాల మండలం నూకపల్లి మాజీ ఉప సర్పంచ్, బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి నులుగొండ సురేష్, మరియు వార్డ్ మెంబర్ భీనవేణి రమేష్ 30 మంది అనుచరుతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయం అని అన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ ఆదేశాలకు లోబడి పని చేసే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తాం అని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో దొంగ ఆనంద్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యాల రామలింగారెడ్డి, మ్యక లక్ష్మణ్ ,మిలిటరీ శీను, బి వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి




**ఇల్లందకుంట,జూలై16( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా సిబ్బంది హాజరు పట్టిక, ఇతర రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... ఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించి, ఎన్ సి డి పరీక్షలు, హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలి.టీబి వ్యాధి నిర్ధారణ చేయాలని అన్నారు.. అవసరం అనుకున్న వారికి ఎక్సేరే తీయించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని తెలిపారు.వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద డ్రైడే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని,సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జవేరియా, వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్,డిపిఓ స్వామి, శ్యామల సిహెచ్ఓ,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పునర్నిర్మాణానికి సిద్ధమైన కార్యకర్తలు

## జిల్లా సన్నాహక సమావేశంలో అద్దంకి దయాకర్




**కరీంనగర్ బ్యూరో, జూలై 16, (ప్రజాజ్యోతి)**

జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణానికి గానూ భారీ సన్నాహక సమావేశం బుధవారం నాడు కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సభాధ్యక్షత వహించారు.సభకు ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి సభ్యులు, జిల్లా ఇంచార్జ్ అద్దంకి దయాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీ పునర్నిర్మాణానికి స్పష్టమైన మార్గదర్శకాలను ప్రకటించారు.పార్టీ నిర్మాణాన్ని సమగ్రమైన దిశగా చక్కదిద్దేందుకు ఆయన పలు కీలక సూచనలు చేశారు.జిల్లాలో ఏర్పడబోయే కొత్త కార్యవర్గంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఒక జిల్లా ఉపాధ్యక్షుడు నియమించాలన్నారు.జిల్లా స్థాయిలో ఒక ట్రెజరర్, ఒక అధికార ప్రతినిధిని నియమించాలని సూచించారు.ప్రతి బ్లాక్ నుండి ఒక ప్రధాన కార్యదర్శి, ప్రతి మండలానికి ఒక కార్యదర్శిని ఎంపిక చేయాలని తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న వారిని కులాల వారీగా గుర్తించి నియమించనున్నట్టు స్పష్టం చేశారు.”మొక్కవోని దీక్షతో పనిచేసినందుకే మాకు పదవులు వచ్చాయి, ప్రభుత్వం ఏర్పడింది. రాహుల్ గాంధీ చెప్పినట్టే మిమ్మల్ని నాయకులుగా చేసిన వారిని మరవకండి” అని తెలిపారు.సమన్వయకర్తల ద్వారా అందిన జాబితాను పరిశీలించి అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.”తెలంగాణ రాష్ట్రం దేశంలో మెంబర్షిప్ విషయంలో మొదటి స్థానంలో నిలిచింది. ఇదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలాన్ని అందించాలి” అని పిలుపునిచ్చారు.అదే సందర్భంగా టీఆర్ఎస్ పార్టీపై ఘాటైన విమర్శలు చేస్తూ“దేవుళ్ల పేర్లతో ప్రాజెక్టులు కట్టి, వేల కోట్లు దండుకున్నది టీఆర్ఎస్ పార్టీ” అని మండిపడ్డారు.”కేసీఆర్ కింద ప్రాజెక్టు కట్టి పైకి నీరు పారుతుందన్న వింత లాజిక్‌తో ప్రజలను మోసం చేశాడన్నారు.“తెలంగాణను నమ్మి ఉద్యమించిన ప్రజల ఆశల్ని నాశనం చేసిన కేసీఆర్‌ను కాంగ్రెస్ కార్యకర్తలే పాతాళంలోకి తొక్కారు” అనిచెప్పారు.”తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ లేకుంటే, కేసీఆర్ ఎక్కడ ఉండేవాడు? చంద్రబాబు, జగన్ లాగే సంక నాకే వ్యక్తిగా మిగిలేవాడు” అని విమర్శించారు.”ఇప్పుడు తెలంగాణ పదాన్ని తన పార్టీ పేరులో నుండే తీసేసిన మూరు?డు కేసీఆర్” అంటూ ధ్వజమెత్తారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు నాయిని రాజేందర్ రెడ్డి, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రుద్ర సంతోష్, సత్తు మల్లేశం, రహమతు హుస్సేన్, వైద్యుల అంజన్ కుమార్, వెలిచాలా రాజేందర్ రావు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఒడితల ప్రణవ్, ఊట్కూరు నరేందర్ రెడ్డి, కటకం మృత్యుంజయం, ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ గౌడ్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఎం.డి. తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, ముత్యం శంకర్, కొరివి అరుణ్ కుమార్, బానోతు స్రావన్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

# వన మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి ఆర్జీవన్ జీఎం

**గోదావరిఖని , జులై 16(ప్రజా జ్యోతి)**

సింగరేణి ఆర్జీ1 లో గురువారం చేపట్టనున్న వనమోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను ఆర్జీవన్ జిఎం డి.లలిత్ కుమార్ పరిశీలించారు.బుధవారం ఓ సి పి5 సందర్శించిన ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిడీకే ఓసి5 దంపు పైకి వెళ్లి ప్లాంటేషన్ స్థలాన్ని పరిశీలించారు.ముఖ్య అతిథులు రామగుండం ఎమ్మెల్యే హాజరవుతారని,ఇందుకు సంబందించిన అన్ని రకాల ఏర్పాట్లను,పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ప్లాంటేషన్ కు సంబందించిన మొక్కలను ఏర్పాటు చేసుకోవాలని,మొక్కలు నాటేందుకు వీలుగా గుంతలను ఏర్పాటు చేయాలని,స్టేజి ఏర్పాటు,షామియాన,వాహన పార్కింగ్,సిటింగ్ తదితర పనులను వెంటనే చేపట్టాలని,ఎక్కడ కుడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందిగా చేయాలని సంబందిత అధికారులకు అధికార ఆదేశాలు జారీ చేశారు.అనంతరం తగిన సూచనలు,సలహాలు అందజేశారు.ఈ



కార్యక్రమంలో యస్ఓటు జియం ఆంజనేయ ప్రసాద్,ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్,డిజియం ఫారెస్ట్ బానోతు కర్ణ,డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్,సివిల్ డిజియం వర ప్రసాద్,ఏరియా ఇంజనీరు పి.రమేష్,మేనేజర్ అనిల్ గబాలే,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సేఫ్టి అధికారి పోనోగోటి శ్రీనివాస్,సీనియర్ పిఒ హనుమంత రావు,సర్వే అధికారి చంద్ర మౌళి పాల్గొన్నారు.

# ఆర్నకొండ జెడ్ పి హెచ్ఎస్‌లో బోనాల పండుగ

**చొప్పదండి, జూలై 16(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ పండుగ బోనాల ఉత్సవాన్ని ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు బోనాలు ఎత్తగా విద్యార్థులు పోతరాజులు విన్యాసాలు విద్యార్థులను గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. పాఠశాల నుంచి గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్దకు బోనాలు తీసుకొని బోనము సమర్పించి పాఠశాలకు తిరిగి వచ్చి అట్టి బోనాన్ని స్వీకరించారు. ఆషాడ మాసం సందర్భంగా పాఠశాలలో సాయంత్రం నాలుగు గంటలకు అమ్మాయిలకు మెహేంది కార్యక్రమము నిర్వహించారు. ఇందులో మహిళా ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల




అంతా కోలాహలంగా పండుగ వాతావరణం ఏర్పడింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ విద్యార్థులలో సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలు, సమూహ పనితత్వము కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమాం్,రాజమౌళి,హరిత, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే గా ఫుల్ టైమా. పార్ట్ టైమా

**నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి**

**ప్రశ్నించే వారిపై కేసులు మానుకోవాలి**

**బిఆర్ఎస్ నేత హరీష్ రెడ్డి**



**గోదావరిఖని , జులై 16(ప్రజా జ్యోతి)**

రామగుండం కు రాజ్ ఠాకూర్ పార్ట్ టైం ఎమ్మెల్యే నా ఫుల్ టైపు ఎమ్మెల్యే నా అని బిఆర్ ఎస్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ప్రశ్నించారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మూడు రోజులు నియోజవర్గంలో ఉంటే నాలుగు రోజులు విదేశీ పర్యటనలు చేయడంలో అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు.రామగుండంలో అరాచక పాలన సాగుతుందని ఆక్షేపించారు.అభివృద్ధి పేరుతో కూల్చివేతలు మాత్రమే చేస్తున్నారని,ఎక్కడ నిర్మాణాలు చేపట్టడం లేదని,హైకోర్టు స్టే ఉన్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని పక్కన పెట్టి నియంతలా వివారిస్తున్నారని ఆక్షేపించారు.సమస్యలపై ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే కిందిస్థాయి నాయకులు రెచ్చిపోతూ హద్దులు దాటి అనవసరపు వ్యాఖ్యలు చేస్తున్నారని,కెసిఆర్ హయాంలో గోదావరి నది నిండుకుండలా ఉప్పొంగేదని,కాంగ్రెస్ హయాంలో గోదావరి ఎడారిగా మారిపోయిందని వాపోయారు.తమ పార్టీ ర్యాలీలకు ఆంక్షలు విధిస్తున్న ప్రభుత్వం అధికార పార్టీకి మాత్రం ఎలాంటి ఆంక్షలు విధించడం లేదన్నారు.పోలీసులు రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని,రాజకీయ ఒత్తిళ్లకు లోనుకావద్దని సూచించారు.ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు క్వాటర్లు కట్టిస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదని,ఇప్పటి వరకు ఎన్ని క్వాటర్లు కట్టించారో తెలపాలని డిమాండ్ చేశారు.సంవత్సర కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు.ఎవరు మాట్లాడినా దాడులకు పాల్పడుతున్నారు,ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నా్ు.ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశమే కాంగ్రెస్ పార్టీకి లేదని,ఇప్పటి వరకు ఇందిరమ్మ గృహాలు ఎన్ని ఇచ్చారో రామగుండానికి ఎన్ని నిధులు మంజూరు చేసారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు రమణారెడ్డి,తస్లిమా భాను,జాహిద్ పాషా,పోలాడి శ్రీనివాస్, శ్రీహరి,రామస్వామి,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలకు 120 ఐరన్ బెడ్స్ మంజూరు

**రామగిరి, జులై 16 (ప్రజాజ్యోతి) :**



రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలకు 120 ఐరన్ బెడ్స్ మంజూర్ అయ్యాయి. ఇటీవల కాలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో 120 బంకర్ బెడ్స్ ను డీఈఓ మాధవి ఆధ్వర్యంలో పాఠశాలకు పంపించారు. 60 డబుల్, 60 సింగిల్ కాట్ ఇనుప మంచాలు పాఠశాలకు చేరాయని స్కూల్ స్పెషల్ ఆఫీసర్ మంజుల తెలిపారు. వీటిని మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు, కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం



గోదావరిఖని , జులై 16(ప్రజా జ్యోతి)

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశించారు.బుధవారం సంస్థ డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు కలిసిఅన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సంస్థ కార్మికులకు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా వారు పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ,త్వరితగతిన పూర్తి చేయకపోతే ఉపేక్షించేది లేదని,విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం డైరెక్టర్(పా) 11ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై,కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్దిష్టమైన పనులను కేటాయించే విషయం పై,పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్,పెన్షన్ క్లెయిమ్,గ్రాట్యుటీ,సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు,కారుణ్య నియామకాలు,ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు.కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఎలాంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.ఈ సమావేశం లో సింగరేణి భవన్ నుండి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్,గరేణి ప్రధాన కార్యలయం నుండి డైరెక్టర్(పా) గౌతమ్ పొట్రు పాటు జిఎం(పర్సనల్) ఇర్ అండ్ పిఎం కవిత నాయుడు,జిఎం(పర్సనల్) ఆర్సి బెనెడిక్ట్ నికోలస్,జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్,జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజీఎం మురళీధర రావు,ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్,డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్,కేసా నారాయణ రావు,11ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 2025-26 ఖరీఫ్ సీజన్‌కు ధాన్యం మద్దతు ధర ఖరారు

అదనపు కలెక్టర్ డి.వేణు

**గ్రేడ్ ఏ రకానికి 2389 రూపాయలు, కామన్ రకానికి 2369 రూపాయల మద్దతు ధర**

**ధాన్యం మద్దతు ధర పై పత్రికా ప్రకటన విడుదల చేసిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూలై 16:

2025-26 ఖరీఫ్ సీజన్ కు ధాన్యం మద్దతు ధర ఖరారయిందని అదనపు కలెక్టర్ డి.వేణు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు రానున్న 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, గ్రేడ్ ఏ రకానికి 2389 రూపాయలు, కామన్ రకానికి 2369 రూపాయల మద్దతు ధర కేంద్ర వ్యవసాయ శాఖ నిర్ణయించిందని, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం అమ్మ వద్దని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# భూ సమస్య దరఖాస్తులను జూలై నెలాఖరు వరకు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**భూ భారతి దరఖాస్తుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -16:

రెవెన్యూ సదస్సులు ప్రజల నుంచి వచ్చిన భూ సమస్య దరఖాస్తులను నిబంధనల ప్రకారం జూలై నెలాఖరు వరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో భూ భారతి దరఖాస్తుల పై అదనపు కలెక్టర్ డి.వేణుతోలి కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలో విజయవంతంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి జూలై చివరి నాటికి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్, జిల్లాలోని అందరూ తహసీల్దార్ లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యాచరణ

## - టీబీజీకేఎస్ ఇంచార్జిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియామకం

రామగిరి, జూలై 16 (ప్రజాజ్యోతి) :



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగిన కీలక సమావేశంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భవిష్యత్ కార్యాచరణపై ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతుగా నిలవనుందన్నారు. ఈ సమావేశంలో బొగ్గు గని కార్మిక సంఘాన్ని పార్టీకి అనుబంధంగా తీర్చిదిద్దే దిశగా నిర్ణయం తీసుకున్నారు. పార్టీ తరఫున కార్మిక సంఘానికి ఇన్‌ఛార్జిగా మాజీ మంత్రి, వ్యవస్థాపక సభ్యులు కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు. ఆయన ఆధ్వర్యంలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జ్‌లు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ కార్యకలాపాలు ముమ్మరం చేయనున్నారు. సింగరేణి కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును నిరూపించేవరకు, వివిధ స్థాయిల్లో ఒత్తిడి ముమ్మరంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న గనుల ప్రైవేటీకరణ కుట్రపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గళమెత్తాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. కేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థను, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటమే కేసీఆర్ లక్ష్యమని గత పదేళ్లలో సింగరేణికి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించామని, కార్మికులకు అన్యాయం జరిగితే, పార్టీ లీగల్ సెల్ ద్వారా పోరాడతామని పేర్కొన్నారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో కార్మిక నాయకులు మదాసు రామ్మూర్తి, కాపు కృష్ణ, సురేందర్ రెడ్డి, నూనె.కొమరయ్య, పార్లపల్లి.రవి, వడ్డేపల్లి.శంకర్, ఆయిలి.శ్రీనివాస్, నాగెలి .సాంబయ్య, మేడిపల్లి.సంపత్, బండి.రమేష్, బడితెల.సమ్మయ్య, నాగెలి.వెంకటేష్, గడప.రాజయ్య, తుమ్మ.శ్రీనివాస్, జాఫర్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల చోరీ కేసు ఛేదించిన పోలీసులు

**అభినందించిన రూరల్ సీఐ లక్ష్మీనారాయణ**

ఇల్లందకుంట,జూలై16( ప్రజాజ్యోతి):



ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల చోరీ కేసును ఎస్సై క్రాంతి కుమార్ 48 గంటల్లో చేదించారు. సోమవారం పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు వేణు సిసి కెమెరాలు చోరీకి గురి అయ్యినట్లు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు అదే స్కూల్ లో10వ తరగతి చదువుతున్న 3 విద్యార్థులని దొంగిలించినట్లు గుర్తించారు. వారి నుండి 03 కరెంట్ ఫ్యూజులు, 3 సీసీ కెమెరాలను రికవరీ చేశారు. ముగ్గురు జువైనల్స్ ని బుధవారం కరీంనగర్ జువైనల్స్ కోర్ట్ లో హాజరు పరిచామని ఎస్సై తెలిపారు. తక్కువ సమయంలో కేసు చేదించిన ఎస్సై బృందాన్ని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ అభినందించారు..

# విద్యుత్ సమస్య లు సమన్వయంతో పరిష్కరించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ద్యుత్ శాఖ తో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలకు నిర్వహించిన కన్వర్జెన్స్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -16:



జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న చిన్న చిన్న విద్యుత్ సమస్యలను స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యుత్ శాఖ తో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలకు నిర్వహించిన కన్వర్జెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నూతనంగా వేసే విద్యుత్ లైన్ల ట్రాన్స్ ఫార్మర్ రోడ్డు పై రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థ అధికారులతో సమయం తీసుకుంటూ లూజ్ వైర్, రస్టెడ్ విద్యుత్ స్తంభాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు విస్తరణ, డ్రైయిన్ నిర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన చోట విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్ పనులు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఈ గంగాధర్ విద్యుత్ శాఖ అధికారి, డిపిఒ వీర బుచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ లు వెంకటేష్ ,రమేష్, వెంకన్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో భగ్గుమంటున్న విభేదాలు

**పొమ్మనలేక పొగ పెడుతున్న పాత క్యాడర్ - అయోమయంలో కొత్త క్యాడర్**

**పార్టీ అధికారిక కార్యకలాపాల సమాచారం లేదు - స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పరిస్థితి ఏంటి..?**

**జమ్మికుంట, ఇల్లందకుంట లో రహస్య భేటి - ఈటలను, బండి ని కలిచే యోచనలో కొత్త క్యాడర్**



**జమ్మికుంట, జూలై 17 (ప్రజాజ్యోతి ) :**
హుజురాబాద్ నియోజకవర్గం లో బీజేపీ కార్యకర్తలుఅసంతృప్తి తో ఉన్నారు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్న కొత్త పాత తేడాతో కార్యకర్తల్లో రోజు రోజుకు పెరుగుతున్న అసంతృప్తి.. అధికారిక బీజేపీ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తమకు అందించడం లేదని ఒకరికొకరు చెప్పుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బై ఎలక్షన్ సమయంలో మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి హుజురాబాద్ నియోజకవర్గం లో పోటీ చేసే క్రమంలో బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈటెల వెంట అతని అనుచరులు తమ నాయకుడు ఎక్కడ ఉంటే తాము అక్కడే పని చేస్తామని వేల సంఖ్యలో బిజెపిలో కార్యకర్తలు ఈటల వెంట పయనించారు... అయితే 2023 లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈటల స్వల్ప మెజారిటీతో ఓటమి చెంది, పార్లమెంట్ ఎన్నికల లో మల్కాజ్గిరి ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారు. అయినా హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ నాయకుల కార్యకర్తల మధ్య వర్గ బేధాలు మాత్రం పెరిగాయి... దీంతో విసిగి చెందిన కొత్త క్యాడర్ ఇప్పుడే ఇలా ఉంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్నారు దీంతో నియోజకవర్గంలో ఒక్కొక్క మండలానికి చెందిన ఈటల అనుచర వర్గం బుధవారం రహస్య సమావేశాలు నిర్వహించారు.

**రహస్యంగా భేటీ అయిన రెండు మండలాల బిజెపి నాయకులు :**
జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బిజెపి అసమ్మతి నేతలు మాజీ మంత్రి ఈటల రాజేందర్ అనుచర వర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బీసీ నాయకులు కొమ్ము అశోక్ తో పాటు పలువురు మండల స్థాయి నాయకులు సుమారు 100 కార్యకర్తలు పాల్గొన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల స్థాయి నాయకులంతా ఒకే వద్ద సమావేశమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పరిస్థితి ఏంటని. హుజరాబాద్ ఉప ఎన్నికల సమయంలో ఈటల రాజేందర్ బిజెపి పార్టీ లో చేరితే తమ నాయకుడు ఏ పార్టీలో ఉంటే తాము ఆ పార్టీలో ఉంటామని వెళ్ళమని భారీ మెజార్టీతో గెలుపొందారని అనుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నుండి ఈటల రాజేందర్ హుజరాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీ స్వల్ప మెజార్టీతో ఈటెల ఓడిపోవడం తో ఆయన ఆదేశాలతో కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొని పార్టీ బలోపేతానికి పనిచేసినప్పటికీ కొంతమంది నాయకులు కొత్త పాత తేడాను చూపిస్తూ పార్టీ అధికారిక సమావేశాల సమాచారం తమక అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. గత కొద్దిరోజులుగా పార్టీ అధిష్టానం అందర్నీ కలుపుకొని పోవాలని పలుమార్లు చెప్పినప్పటికీ కొంతమంది స్థానిక నేతలు కావాలని పొమ్మన లేక పొగ పెడుతున్నారని ఇక్కడ తమకు జరిగే అన్యాయాన్ని పలుమార్లు కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి జిల్లా అధ్యక్షుడు గంగా డ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్థానిక నేతల్లో మార్పు రావడంలేదని చర్చించారు. ఈటల రాజేందర్ అనుచరులుగా మాపై ముద్ర వేసి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంచడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కొంతమంది మాత్రమే బండి సంజయ్ కి అనుకూలంగా వ్యవహరిస్తూ పార్టీని మొత్తం వారే నడిపిస్తున్నట్లు కేంద్రమంత్రి దృష్టిలో మాకు స్థానం లేకుండా చేయడం జరుగుతుందని దీనిపై గతంలో ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లగా పార్టీలో అందరు కలిసి పనిచేయాలని ఆయన సూచించినట్లు తెలిపారు. ఈటల రాజేందర్ హుజరాబాద్ నుండి మల్కాజిగిరి కి వెళ్లి అక్కడ ఎంపీగా పోటీ చేసి గెలుపొందగా ఆయన హుజరాబాద్ పై దృష్టి ఉన్నప్పటికీ అక్కడ ఉన్న పనుల కారణంగా పూర్తిస్థాయిలో హుజురాబాద్ నియోజకవర్గం పై దృష్టి కేటాయించగా పోవడం జరుగుతుందని అన్నారు.అప్పుడు ఆయన వెంట ఉన్న నాయకులు ఇప్పుడు ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడుతూ ఆయనతో ఉన్న మమ్మల్ని కూడా పార్టీకి దూరం చేయాలని చూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పందించి అందర్నీ సమన్వయ పరుస్తూ పార్టీ కార్యక్రమాలకు మాకు సమాచారం ఇస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరికీ సముచిత స్థానం కల్పించాలని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు ఈ విషయంపై త్వరలోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను కలిసి తమపై జరుగుతున్న అణిచివేత పై తెలియజేస్తూ సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని అయినా ఇదే పరిస్థితి నెలకొంటే తదుపరి కార్యచరణ సిద్ధం చేసుకుందామని కార్యకర్తలు చర్చించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇది ఇలాగే కొనసాగితే బీజేపీకి వచ్చిన క్రేజీ రాను రాను తగ్గిపోతుందని పార్టీ బలహీన పడుతుందని రహస్య సమావేశాల గురించి తెలిసిన రాజకీయ నేతలు, ప్రజలు చర్చించుకుంటున్నారు..

# కరెంటు కోతలతో రైతులకు అన్యాయం



**కోనరావుపేట:జూలై.16(ప్రజా జ్యోతి)**
కరెంటు కోతలతో రైతులకు అన్యాయం చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఆరోపించారు కోనరావుపేట మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ. గత ఇరవై రోజులుగా ప్రభుత్వం కరెంటు కోతలు విధిస్తూ అటు వర్షాలు లేక రైతులు వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రాత్రి 11:35కు రావలసిన కరెంటు 2:45 గంటలకు వస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను అటు ప్రజలను మోసం చేస్తుందన్నారు. సెస్ అధికారులు రైతుల దగ్గర 3హెచ్పి మోటార్కు 5 హెచ్ పి కన్వర్ట్ చేసి అధిక బిల్లులు కట్టించుకుంటూ రైతులను మోసం చేస్తున్నరాని కరెంటు కోతలు విధించకుండా రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు

# నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతల స్వీకరణ

**కోనరావుపేట: జూలై.16(ప్రజా జ్యోతి)**





కొనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఎస్ రాజయ్య ఈరోజు పదవి బాధ్యతలు చేపట్టారు సికింద్రాబాద్ లోని ఆర్ఎల్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల మ్యాథ్స్ సబ్జెక్టు లెక్చరర్ గా పనిచేసిన రాజయ్య పదోన్నతి పై కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల కు బదిలీ అయ్యారు నూతనంగా బదిలీ అయిన ప్రిన్సిపాల్ ను అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్ ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు

# హైదారాబాద్ లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని సన్మానించి ఏం హెచ్ డి నాయకులు




**హుజురాబాద్ రూరల్, జూలై 16(ప్రజా జ్యోతి):**
మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరిని సన్మాణించేందుకు హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఏం హెచ్ డి వర్కింగ్ ప్రెసిడెంట్ కవ్వంపల్లి రవి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో జనం హైదారాబాద్ కి తరలివెళ్లిన అడ్లూరిని సన్మానించారు. సభను ఉద్దేశించి మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మాదిగలను మాదిగ ఉపకులాలను తన సొంత కుటుంబంగా భావించి ప్రతి ఒక్కరి కి మేలు జరిగేలా చట్టపరంగా పాలన కొనసాగిస్తానని, నాకు సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన బాధ్యతలను సక్రమ నిర్వహిస్తానని ప్రతి పేదవాడి ఆకలి తీర్చే మెతుకునవుతానని తెలియజేశారు. ఈ సన్మానంతో నాకు మరింత బాధ్యత పెరిగిందని, మాదిగ హక్కుల దండోరాకు తనవంతు తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కవ్వంపలి రవి మాదిగ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ సప్పి పోచయ్య మాదిగ పి రాము కె విశాల్ సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ఐదు గంటల్లో తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ లభ్యం

**సీసీ కెమెరాల ఆధారంగా కనిపెట్టిన త్రీ టౌన్ పోలీసులు**

**కరీంనగర్ క్రైం,జులై 16 ,ప్రజాజ్యోతి:**




భర్త ఆచూకి తెలపాలంటూ బుధవారం ఓ మహిళా త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది, సీసీ కెమెరాల ఆధారంగా కేవలం5 గంటల్లోనే భర్త ఆచూకి తెలుసుకున్న త్రీ టౌన్ పోలీసులు ఎట్టకేలకు ఆయనను భార్యకు అప్పగించారు.ఈ సందర్భంగా త్రీ టౌన్ సిఐ జాన్ రెడ్డి మాట్లాడుతూ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిసాన్ నగర్కు చెందిన రుద్రారం లక్ష్మయ్య (70),బుధవారం ఉదయం ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.మానసిక స్థిరత సమస్యలతో బాధపడుతున్న అతను కొద్ది రోజులుగా నుంచి మందులు వాడుతున్నాడు.ఫిర్యాదు ఆధారంగా త్రీ టౌన్ పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా వెతకడం ప్రారంభించారు.కేవలం ఐదు గంటల్లోనే లక్ష్మయ్యను గుర్తించి సురక్షితంగా కుటుంబానికి అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బాధితుడిని త్వరితగతిన కనుగొన్న పోలీస్ సిబ్బంది సాయి నేత్ర,ప్రశాంత్ లను సిఐ అభినందించారు.

## రైతు వ్యతిరేక కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు వినూత్న నిరసన



**కరీంనగర్ బ్యూరో, జూలై 16, (ప్రజాజ్యోతి)**

రైతు వ్యతిరేక కాంగ్రెస్ పాలనను నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు వినూత్న నిరసనకు చేశారు. చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలోని కొత్తపెల్లి ఎస్సారెస్పీ కాలువ నీరు లేక ఎండిపోవడంతో క్రికెట్ ఆడుతూ ప్రభుత్వ పాలనను ఎద్దేవాచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎత్తిపోతల పథకం ద్వారా దిగువనున్న జలాలను ఎగువకు మళ్ళించి ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా లోయర్ మానేరు డ్యాం.మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ తదితర జిల్లాలకు నీరందించారని గుర్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నీళ్ల ఇచ్చే ఉండి అవకాశం ఉన్నా కూడా పంపులను ఆన్ చేయకుండా వృధాగా దిగువకు విడుదల చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.సాగు త్రాగునీటికి ఇబ్బంది గురి చేస్తున్నారని మండిపడ్డారు నాలుగు రోజుల్లోగా నీటిని విడుదల చేసి రైతులకు అందించకపోతే భారీ ఎత్తున రైతులతో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పిటిసిలు సర్పంచులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**సుల్తానాబాద్ జులై 16(ప్రజా జ్యోతి)**



రాబోయే స్థానిక సంస్థల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి సుల్తానాబాద్ బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు జిల్లా అధ్యక్షులకు మండల నాయకులకు బిజెపి బలోపేతానికి కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## మెహందీ ఫెస్టివల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు

**కొనరావుపేట:జూలై.16(ప్రజా జ్యోతి)**



మండల కేంద్రం లోని ఎంపీపీ ఎస్ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు అజ్మీర మదన్ లాల్ ఆధ్వర్యంలో మెహందీ మరియు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు యొక్క తల్లిదండ్రుల సహకారంతో బోనాలను ఇంటి నుండి తీసుకువచ్చారు అదేవిధంగా పిల్లలు పోతురాజు వేషధారణతో అలంకరించడం జరిగింది ఇ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ మురళి నాయక్ మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు ఆడెపు రాజేశం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్. భాస్కర్. రాము. వెంకటేష్. సంజీవ్. శృతి. అనూష. రాధా మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో "ఇంగ్లీష్ క్లబ్"

### చల్లూరు జడ్పీహెచ్ఎస్ ఆదర్శనీయం - "బుధవారం బోధన"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, జూలై 16, (ప్రజాజ్యోతి)**

విభిన్న రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శనీయమని, ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన ఇంగ్లీష్ క్లబ్ ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.వీణవంక మండలం చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.అనంతరం " బుధవారం బోధన" కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలను అభినందించారు. ఇక్కడి విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు. వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందించారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చని తెలిపారు.చల్లూరు పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ఈ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు.విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ని ఏర్పాటు చేశామని, ఈ ఛానల్ లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి తహసిల్దార్ రజిత ఎంపీడీవో శ్రీధర్ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ చారి పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన వీణవంక మండలం చల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు ఐలవేణి స్వరూప కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిర్మాణం దశను బట్టి వెంట వెంటనే ప్రభుత్వం నుండి సొమ్ము చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజిత, ఎంపీడీవో శ్రీధర్ ఉన్నారు.

# బోధన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### చల్లూరు జడ్పీహెచ్ఎస్ ఆదర్శనీయం



**వీణవంక జూలై 16 (ప్రజాజ్యోతి)**

విభిన్న ంంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శనీయమని,ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన ఇంగ్లీష్ క్లబ్ ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.వీణవంక మండలం చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన"కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్,పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం "బుధవారం బోధన "కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలను అభినందించారు.ఇక్కడి విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు.వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందించారు.ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని,ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకో వచ్చని తెలిపారు.చల్లూరు పాఠ శాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేం దుకు చర్యలు తీసుకుంటున్నారని ,జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయి ంటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని,ఈ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు.విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ని ఏర్పాటు చేశామని,ఈ ఛానల్ లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు.విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి తహసిల్దార్ రజిత ఎంపీడీవో శ్రీధర్ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ చారి పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన**

వీణవంక మండలం చల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.లబ్ధిదారు ఐలవేణి స్వరూప కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిర్మాణం దశను బట్టి వెంట వెంటనే ప్రభుత్వం నుండి సొమ్ము చెల్లిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజిత,ఎంపీడీవో శ్రీధర్ ఉన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి**

**మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ**

**లాభసాటి పామాయిల్ పంట సాగు దిశగా రైతుల దృష్టి సారించాలి**

**పెద్దపల్లి పట్టణంలో పర్యటించి పెద్దపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గోన్న మంత్రి తుమ్మల**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 16:**
మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క), ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి.దివ్య, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ రాజ్ ఠాకూర్ లతో కలిసి పెద్దపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలు భద్రాచలం, యాదాద్రి, వేములవాడ ఎక్కడికైనా ఉచితంగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయల మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 670 కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందిస్తామని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు. గతంలో అందించిన మంచి కార్యక్రమాలను రెట్టింపు సహాయం ప్రస్తుతం అందిస్తున్నామని అన్నారు. పామాయిల్ పంట పెద్దపెల్లి జిల్లాలో విస్తారంగా పండించాలని, ఎకరానికి నాలుగు సంవత్సరాలలో 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో ఆదాయం లభిస్తుందని, పామాయిల్ పంటకు మార్కెట్ సమస్య, కోతుల బెడద, కార్మికుల సమస్య ఉండదని అన్నారు. 25 వేల వరకు పామాయిల్ పంటకు ధర లభించేలా కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లిలో తిరుమాలయ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందని అన్నారు. రాబోయే నెల రోజులలో సిద్దిపేటలో పెద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడం తో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. మంథని కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో మహిళా సంఘాల ద్వారా మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళల ద్వారా రైతులు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేశామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు పెద్దపల్లి పట్టణంలో వీ - హబ్ మంజూరు చేశామని, మరో నెల రోజుల్లో దీనిని ప్రారంభిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన చర్చలు జరిపి గోదావరి, కృష్ణ నది జలాల్లో మన హక్కులు కాపాడేందుకు, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, అందుకున్న విజయం అందరికి పంచుద్దామనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాల దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్ల అధికంగా రుణాలు తీసుకున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలకు కమిషన్ కింద లక్షల రూపాయల నుంచి కోటి రూపాయలు వరకు వచ్చిందని అన్నారు. 67 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఐక్యంగా ఉండాలని అన్నారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కూడా నేడు 4 మహిళ సభ్యులకు కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. దసరా, దీపావళి పండుగకు ప్రభుత్వం ఉచితంగా చీరల పంపిణీ కోసం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలని, 10 మందికి ఉపాధి కల్పించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్ప నూనెతో లడ్డు తయారు చేసి పంపిణీ చేస్తే ప్రధాన మంత్రి సైతం మనకి బాత్ లో పొగిడారని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు డ్రోన్ వ్యాపారం కూడా చేస్తున్నారని, మహిళలు వివిధ రకాలైన వ్యాపారాలు చేసేందుకు ముందుకు రావాలని ధైర్యంగా ఉండాలని అన్నారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ**

జిల్లాలో 16 వేల 800 స్వశక్తి మహిళా సంఘాలకు 15 కోట్ల 74 లక్షల రూపాయలు వడ్డీ సబ్సిడీ కింద ఇప్పటి వరకు విడుదల చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 67 మంది సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 87 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని అన్నారు.ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందని అన్నారు ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దే బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో 2189 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళల ద్వారా నడుస్తున్న 3150 వ్యాపార యూనిట్ల విస్తరణకు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు 9 అద్దె బస్సులు పెట్టామని అన్నారు. మంథని, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో పీఎం కుసుమ్ పథకం కింద 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా పెద్దపల్లి పట్టణంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే 15 రోజులలో వీ హబ్ క్రింద ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టిందని, మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు. 32 మంది సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 41 లక్షల 69 వేల 873 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం మహిళ సంఘాలకు నాణ్యమైన చీరలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 4521 మహిళా సంఘాలకు 4 కోట్ల 94 లక్షల రూపాయల వడ్డి లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు మహిళా సంఘాలతో బ్యాంకు లింకేజీ కింద 56 కోట్ల 50 లక్షల రూపాయలు, 514 మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 11 కోట్ల 75 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పెద్దపల్లి ఎలిగేడు, జూలపల్లి, ఓదెల , సుల్తానాబాద్ మండల సమాఖ్యల ద్వారా ఆర్టీసీ సంస్థకు ఏర్పాటు చేసిన అద్దె బస్సుల మొదటి నెల ఆదాయం 3 లక్షల 47 వేల 340 రూపాయలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ , మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళలే నేరుగా నేడు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేస్తూ 10 మందికి ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పి.వేణు, జే. అరుణ శ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జెడ్పీ సిఈఓ నరేందర్, డిఆర్డిఓ ఎం. కాళిందిని, డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వీహెచ్పీఎస్ బీడీ కార్మికుల సమావేశం

కొనరావుపేట:జూలై. 16(ప్రజా జ్యోతి)





మండల కేంద్రంలో విహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో బీడీ కార్మికుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఇప్పటికే 19 నెలలు గడిచిన అమలు చేయడం లేదని మరియు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 27న రాజన్న సిరిసిల్ల జిల్లాలో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులకు గౌడ కార్మికులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు ఇ నెల 27న సన్నాక సదస్సు కు హాజరు కావాలని పిలుపునిచ్చారుఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము రాజశేకర్ మాదిగ ఎంఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ విహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ శోభారాణి సుధాకర్ అంజలి తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా గరిడే కిషన్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 16



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన గరిడే కిషన్ నియామక మయ్యారు ఈయనను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ శక్తి కేంద్రం ఇన్చార్జి నామని రవీందర్ కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు బిజెపి నాయకులు ఆరెల్లి రమేష్ దాసరి కృష్ణ కొత్తగట్టు నాగరాజు పూరెల్ల దిలీప్ పోవారి సందీప్ పోవరి రణదీప్ సంపంగి తిరుపతి లు హర్షం వ్యక్తం చేశారు గరిడే కిషన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధిష్టాన వర్గం ఈ పదవి కట్టబెట్టిందని పార్టీ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు పేర్కొన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తా అన్నారు

## నరేంద్ర మోడీ ప్రజల సంక్షేమం కోసం చేసే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ

కొనరావుపేట: జూలై. 16(ప్రజా జ్యోతి)




ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల సంక్షేమం కోసం చేసిన ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరించాలని బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ అన్నారు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి మండల నూతన కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతం చెయడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని పలు సలహాలు సూచనలు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు అలాగే త్వరలో కొనరవుపేట మండల కేంద్రంలోని అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అనంతరం నూతనంగా ఎన్నుకున్న మండల కార్యవర్గ సభ్యులు మండల అధ్యక్షున్ని శాలువాతో సన్మానించారు ఇ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ దడిగే గంగయ్య, ఉప అధ్యక్షులు చింతల పరుశురాం, ఎడ్ల సుధాకర్, ఎల్ల రామ్ రెడ్డి,కార్యదర్శులు పాలకుర్తి శ్రీను, కోశాధికారి వేల్పుల తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ జలంధర్ మరియ మోతుకు మోహన్, కాదర్ల వికాస్ పిల్లి వెంకటేష్, బాల రాజు,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డంప్ యార్డ్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక రోడ్ మ్యాప్

**పకడ్బందీ ప్రణాళికతో ముందుకు..సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తా..ఎలాంటి ఆందోళన చెందవద్దు..**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**రాజేందర్ రావును కలిసినడంప్ యార్డ్ బాధితులు, ప్రజలు**



కరీంనగర్ బ్యూరో, జూలై 16, (ప్రజాజ్యోతి)

కరీంనగర్ శివారులో బైపాస్ రోడ్డులో అనేక సంవత్సరాలుగా పట్టిపీడిస్తున్న సమస్య పరిష్కారానికి ఒక ప్రత్యేకమైన రోడ్డు మ్యాప్ రూపొందిస్తామని, దాని ప్రకారం ముందుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.బుధవారం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో రాజేందర్ రావును డంప్ యార్డ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న బాధితులు, ఆయా డివిషన్లకు చెందిన కాలనీ వాసులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కలిశారు. ఈ సందర్భంగా డంప్ యార్డ్ వల్ల ఐదు డివిజన్లకు సంబంధించిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాజేందర్రావుకు వివరించారు. అనంతరం రాజేందర్ రావు వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డంప్ యార్డ్ వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు అనారోగ్య సమస్యలు ఇబ్బందులను రాజేందర్రావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి పకడ్బందీ ప్రణాళికతో ముందుకెళ్తామని తెలిపారు.ఈ సమస్య పరిష్కారానికి అందరం కలిసి కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేద్దామని హామీ ఇచ్చారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, సమస్య పరిష్కారానికి ఎలాంటి మార్గాలు అన్వేషించాలనే విషయంపై అధ్యాయం చేస్తానని తెలిపారు. మధ్యప్రదేశ్లో సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరితోను కరీంనగర్లో అవగాహన సదస్సు నిర్వహించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఇండోర్లో డంప్ యార్డ్ సమస్య పరిష్కారానికి తీసుకున్న మార్గాలను ఇక్కడ అమలు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇక్కడి డంప్ యార్డ్ సమస్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా చేస్తానని హామీ ఇచ్చారు. డంప్ యార్డ్ సమస్య పరిష్కారానికి 50 నుంచి 100 కోట్లు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఏ రకమైన మిషన్లు అవసరం.ఏరకమైన మ్యాన్ పవర్ అవసరం సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టిసారించామని చెప్పారు. గతంలో ఉమ్మడి జిల్లాలో మంత్రులుగా వ్యవహరించిన కేటీఆర్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ డంప్ యార్డ్ సమస్యను ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కూడా ఈ సమస్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రెండుసార్లు ఎంపీ ఆ గెలిచినా, ఆ సమస్యను పట్టించుకోకపోవడం దారుణమని, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించే ఛాన్స్ ఉన్నా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. బిజెపి బీఆర్ఎస్ నేతలకు ఎన్నికల అప్పుడు ప్రజల ఓట్లు వేయించుకోవడం తప్ప ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండోర్ నుంచి ప్రత్యేక నిపుణుల బృందాన్ని ఇక్కడికి రప్పించి సమస్య పరిష్కారానికి అవగాహన సమావేశం ఏర్పాటు చేస్తామని రాజేందర్రావు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, మధ్యప్రదేశ్ సీనియర్ ఐఏఎస్ అధికారి నరహరి తో పాటు పలువురు నిపుణులను పిలుస్తామని పేర్కొన్నారు. కొద్ది నెలల్లోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని తాను ముందుండి ఈ సమస్య పరిష్కారానికి నడుంబిగిస్తానని వెలిచాల రాజేందర్ రావు హామీ ఇచ్చారు. ప్రజలంతా కలిసికట్టుగా ఉండి సమిష్టిగా ఉంటూ ముందుకు కదులుదామని రాజేందర్రావు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ ఆకుల శ్రీనివాసు, మంగ, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్లో 'వాహిని షాపింగ్ మాల్'కు గ్రాండ్ వెల్కమ్

### సినీ నటి అనుపమ పరమేశ్వరన్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన





కరీంనగర్ బ్యూరో,జూలై 16, (ప్రజాజ్యోతి)

కరీంనగర్ నగరానికి వస్త్రరంగంలో కొత్త ఒరవడిని తీసుకురానున్న వాహిని షాపింగ్ మాల్ బుధవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ట్రెడిషనల్ సారీస్, లాంగ్ గౌన్లు, ఫ్యాన్సీ డ్రెస్సులు, మోడ్రన్ కిడ్స్ వేర్ లతో పాటు మహిళల పట్ల ఆకర్షణీయమైన ఎన్నో డిజైనర్ క్లత్స్ను అందుబాటులోకి తెచ్చిన ఈ మాల్, ప్రారంభం నుంచే వినియోగదారుల నుంచి విశేష స్పందనను పొందుతోంది.ఈ మాల్ ప్రారంభోత్సవానికి ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ఓం ప్రకాష్ జి జాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభ ఘట్టాన్ని నిర్వహించగా, దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న సినీ నటి అనుపమ పరమేశ్వరన్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆమె చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన జరగడం ఈ ప్రారంభోత్సవానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది.ఈ సందర్భంగా అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ."కరీంనగర్ నగరానికి ఇంత అద్భుతమైన వన్ స్టాప్ షాపింగ్ డెస్టినేషన్ రావడం నిజంగా ఆనందంగా ఉందన్నారు.వాహిని మాల్లో ఉన్న ట్రెడిషనల్ వేర్ కలెక్షన్స్ చూసినపుడు నాకు కూడా కొన్ని డ్రెస్లు వెంటనే కొనాలి అనిపించింది. ఇలాంటి షాపులు స్థానికంగా ఉంటే నగర ప్రజలకు మంచి ప్రయోజనం ఉంటుంది" అని హర్షం వ్యక్తం చేశారు.మాల్ యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం,వాహినిలో ప్రత్యేకంగా పెళ్లిళ్ల కోసం బ్రైడల్ కలెక్షన్,ఫెస్టివల్ వేర్,డైలీ వేర్కు తగ్గ వేరైటీలు,చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారికీ సరిపోయే విభాగాలుఅందుబాటులో ఉన్నాయి.అదనంగా ప్రారంభ వేళలో భాగంగా కొనుగోలుదారుల కోసం విశేష రాయితీలు, ప్రత్యేక ఆఫర్లు,గిఫ్ట్ కూపన్లు వంటి పథకాలు కూడా అమలులో ఉన్నాయని మాల్ యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు వ్యాపారవేత్తలు, ప్రముఖులు, మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల నాయకులు హాజరై మాల్ ప్రారంభాన్ని స్వాగతించారు.మార్కెటింగ్ రంగంలో నూతన ఒరవడి తెచ్చేలా, నగర అభివృద్ధిలో భాగంగా వాహిని షాపింగ్ మాల్ కీలక మైలురాయిగా నిలవనుందనీ తెలిపారు.



# రాగంపేటలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



చొప్పదండి, జూలై 16(ప్రజా జ్యోతి): "పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా – సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ" కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాగంపేటలో బుధవారం గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు ఈర్ల స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చీకటి కుమారస్వామి, కదారి శంకర్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవి, దూస కైలాసపతి, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, కుందేళ్ళ బాలకిషన్, కళ్లెం రవీందర్ రెడ్డి, బుస భీమయ్య, ఎండి.పాషా, ఎరుకల పరశురాములుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కనుకట్ల సురేష్, ఈర్ల కుమార్, మామిడి శ్రావణ్, సింగసాని ఓదయ్య, ఐతరవేణి లచ్చయ్య, కోమల్ల అశోక్, దీకొండ రాజు, దీకొండ స్వామి, ఎలిగేటి శ్రీనివాస్ గ్రామంలోని కుల సంఘాల అధ్యక్షులు బొమ్మరవేణి భూమయ్య, ఆవుల రాజయ్య, ఉడుత రాజేశం, దీకొండ రత్నసాయి, జక్కుల జనార్ధన్, పల్లపు కుమార్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు వేగవంతం చేయాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి - ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి**

**అన్ని మందులు అందుబాటులో ఉంచాలి - జమ్మికుంట సామాజిక ఆసుపత్రి సందర్శన**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**







జమ్మికుంట, జూలై16, ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికీ ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలు వేగవంతం చేయాలని, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, లేబర్ రూమ్ సందర్శించారు. వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రతి నెలా ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీల నెలవారి నివేదికలను సిద్ధం చేసి పంపాలని అన్నారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 13 సంవత్సరాలు నిండిన మహిళలు, బాలికలందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వివిధ రకాల ఆరోగ్య సేవలు సులభంగా అర్థమయ్యే విధంగా బోర్డులు డిస్ప్లే చేయాలన్నారు. టీబి వ్యాధి నివారణకు వీలైనన్ని ఎక్కువ పరీక్షలు చేయాలన్నారు. ఊయలను అందరికీ కనిపించేలా ఆవరణలో ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలకు క్యాల్షియం, ఐరన్, మల్టీ విటమిన్, విటమిన్ సి మాత్రలు పంపిణీ చేయాలన్నారు. హాస్పిటల్లో కావలసిన అత్యవసర సదుపాయాలను వెంటనే సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్సులు ఆస్పత్రికి దూరంగా నిలపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థినికి సైకిల్ పంపిణీ



చొప్పదండి, జూలై 16 (ప్రజా జ్యోతి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చొప్పదండి (బాలుర) లో బుధవారం డబ్ల్యు డి డబ్ల్యు ఎస్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అనువర్ష (ఎనిమిదో తరగతి)అనే విద్యార్థిని కి సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ డబ్ల్యు డి డబ్ల్యు ఎస్ సంస్థ సెక్రెటరీ జమున సహకారంతో దూర ప్రాంతం నుండి మన పాఠశాలకు వచ్చే విద్యార్థినిలకు ఇప్పటికే స్పోర్ట్స్ డ్రెస్లు,40 సైకిళ్లు పంపిణీ చేశారని తెలిపారు. తద్వారా తమ సమయమును ఆదా చేసుకొని, ఆర్థిక భారం తగ్గించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారుడబ్ల్యుడిడబ్ల్యుఎస్ సంస్థ ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో చేరిన 20 మందివిద్యార్థినిలకు కూడా సైకిళ్ల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.అనేక సౌకర్యాలు కల్పిస్తున్న తమ పాఠశాలలో చొప్పదండి పరిసర ప్రాంత విద్యార్థినులందరూ అడ్మిషన్ లు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.కృష్ణ, కే. సమత పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి

**ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించాలి**

**శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా చూడాలి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ**



జమ్మికుంట, జూలై16 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట లోని ఆరోగ్య ఉపకేంద్రం–1, ఆరోగ్య ఉప కేంద్రం –2, కొత్తపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా సిబ్బంది హాజరు పట్టిక, ఇతర రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... ఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించి, ఎన్ సి డి పరీక్షలు, హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం శుక్రవారం నిర్వహించాలని మహిళలకు అన్ని రకాల పరీక్షలు చేయాలని సూచించారు..లెప్రసీ సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలి.టీబి వ్యాధి నిర్ధారణ చేయాలని అన్నారు.. అవసరం అనుకున్న వారికి ఎక్సరే తీయించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభ లో మహిళలందరూ పాల్గొనేలా ప్రోత్సహించాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని తెలిపారు.వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద డ్రై డే మీద ప్రజలకు అవగాహన కల్పించాలని,సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జవేరియా, డిపిఓ స్వామి,డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ ఫరహానుఉద్దీన్,డాక్టర్ సంధ్య,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి పాల్గొన్నారు